సురేంద్రపురి రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ 7వ వార్షికోత్సవం

అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం

వడాయిగూడెం (వాయిస్ టుడే) సెప్టెంబర్ 3: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి కళ్యాణం లోక ఫౌండేషన్ చైర్మన్ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఆలయ ప్రధాన అర్చకులు డింగరి నరసింహ చారి, శ్రీనివాస్, మహేష్, శ్రావణ్ గార్ల ఆధ్వర్యంలో గత మూడు రోజులు అనగా 1-9-2023 మొదటి శుక్రవారం రోజున అమ్మవారికి అభిషేకం, గణపతి పూజ, అంకురార్పణ, ధ్వజారోహణం, యాగశాల ప్రవేశం, అగ్ని మథనం, దేవతాహ్వానం, ద్వాదశ హారతులు, అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. రెండవ రోజు శనివారం రోజున వ్యాపార, ఉద్యోగ, విద్య, వివాహానికి ఇష్టికా, పాశుపత్రాస్త్ర హోమం, అమ్మవారికి శాఖంబరి అలంకారం, హారతి తీర్థ ప్రసాదం. సాయంత్రం 5 గంటలకు అమ్మవారి మూలమంత్ర హోమం, అమ్మవారి ఊరేగింపు సేవ, ద్వాదశ హారతులు , పవళింపు సేవ , తీర్థ ప్రసాదం. మూడవ రోజు ఆదివారం అమ్మవారికి మహా కుంభాభిషేకం , అనంతరం శ్రీ జమదాగ్ని సమేత రేణుక ఎల్లమ్మ దేవి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ అనంతరం అమ్మవారికి వడి బియ్యం పోయిన కార్యక్రమం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం కళ్యాణాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంజాల కరుణాకర్ గౌడ్ , బల్చి గురి లక్ష్మణ్ , కొలను రాజేందర్ , ఎల్లికారం నాగరాజు , మాటేటి రవీంద్రనాథ్ , కందుల జగన్నాథం , సురేందర్ , మల్లికార్జున్ , ఉట్కూరి భాస్కర్ గౌడ్ , బింగి పాండు , కే శ్రీనివాస్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం సీనియర్ నాయకులు బుచ్చయ్య మృతి

కోదాడ ,సెప్టెంబర్3 (వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా, మునగాల గ్రామానికి చెందిన అలుగూరి బుచ్చయ్య చారి (84)సంవత్సరాలు గుండెపోటుతో ఆదివారం మరణించినారు. వీరు సీపీఎం పార్టీ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీరి నాన్న గారైన కామ్రేడ్ అలుగూరి వీరనారాయణ మునగాల జమీందారీ వ్యతిరేక పోరాటంలో నాటి ఉప్పల రామయ్య తో పని చేసినారు. వీరి తల్లి గారైన కామ్రేడ్ అలుగూరి సావిత్రమ్మ స్వాతంత్ర్య సమరయోధురాలు బుచ్చయ్య చారి కి భార్య ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. వీరి యొక్క అంత్యక్రియలు రేపు మునగాలలో ఉదయం 10 గంటలకు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. పట్ల సిపిఎం నాయకులు శ్రీరాములు, వెంకటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, చంద్రయ్య, ఎస్ కే సైదా, వీరాంజనేయులు, సత్యనారాయణ, శ్రీనివాస్, తదితరులు సంతాపం తెలిపి నివాళులర్పించారు.

గుడిసె వాసులకు న్యాయం చేయాలి: సిపిఎం

హైదరాబాద్, సెప్టెంబర్ 3(వాయిస్ టుడే ప్రతినిధి). చెన్నూరు పేదలు వేసుకున్న గుడిసెలను భూకబ్జాదార్లు ,ట్రాక్టర్లుతో తొలగించి పెట్రోల్ పోసి దగ్ధం చేసిన భుకాబ్జా దారుల పైన చర్యలు తీసుకోవాలని ఆదివారం సిపిఎం రాష్ట్ర నాయకత్వ బృందం యస్ వీరయ్య , మల్లు లక్ష్మి రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య పర్యటించి బాధితులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంకే రవి, జిల్లా కమిటీ సభ్యులు బోడెంకి చందు, పట్టణ కన్వీనర్ యండి హవేజ్, భు పోరాట కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్ సర్వేపల్లి పురస్కారాన్ని అందుకున్న ఐలయ్య

ఖమ్మం రూరల్ : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారాన్ని ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పంజాల ఐలయ్య అందుకున్నారు.జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ పుడమి సాహితీ వేదిక పురస్కారాల ప్రదానోత్సవం నల్లగొండ లో ఆదివారం జరిగింది.విద్యా రంగంలో ఐలయ్య చేసిన కృషి కి గాను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు శ్రీ నాధ మహాకవి వంశీయులు డాక్టర్ కావూరి శ్రీనివాస శర్మ,గిడుగు వెంకట రామ మూర్తి పంతులు 4వ తరం వారసులు గిడుగు వేంకట నాగేశ్వరరావు,భక్త రామదాసు 10 వ తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు,కవయిత్రి మొల్ల 14 వ తరం వారసులు శివ శంకరయ్య,మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి చైర్మన్ డాక్టర్ చలమల హైమావతి చేతుల మీదుగా సర్వేపల్లి పురస్కారం తో పాటు జ్ఞాపిక ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరించారు. సభకు పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి అధ్యక్షత వహించారు .డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక పురస్కారాన్ని అందుకున్న ఐలయ్య ను పలు ఉపాధ్యాయ సంఘ నాయకులు అభినందించారు

డీసీఎం దగ్ధం ప్రమాదంలో క్లీనర్ మృతి..

కూసుమంచి, సెప్టెంబర్ 3 : కెమికల్ లోడుతో వెళ్తున్న డీసీఎం ప్రమాదవశాత్తూ దగ్ధం అయిన సంఘటన ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం గుర్వాయిగూడెం సమీపంలో ఖమ్మం - సూర్యాపేట జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారు జామున జరిగింది. ప్రమాదవశాత్తు దగ్ధమైన డీసీఎంని కూసుమంచి సీఐ జితేందర్ రెడ్డి ,ఎస్ఐ రమేష్ కుమార్ సందర్శించారు. ఈ ఘటనలో లారీ పూర్తిగా దగ్ధం అయింది. క్లీనర్ సజీవ దహనం కాగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఘటన స్థలాన్ని సిఐ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. గాయపడిన వ్యక్తిని హాస్పటల్ కు తరలించారు.

వడాయిగూడెంలో అంగరంగ వైభవంగా బోనాల జాతర

వడాయిగూడెం: (వాయిస్ టుడే సెప్టెంబర్:03) యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో కంఠమహేశ్వర స్వామి , ఊర పోచమ్మ తల్లి , ఎల్లమ్మ తల్లి అమ్మవార్ల బోనాల జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. శనివారం రోజున తెల్లవారుజాము నుంచి గ్రామ ప్రజలు , మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవార్లకు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి బోనాలు సమర్పించారు. శ్రావణమాసం కావడంతో గ్రామ గ్రామాన బోనాల పండగ జాతర ఊపందుకుంది. గ్రామంలో శనివారం రోజు సాయంత్రం గౌడ కులస్తులు కంఠమహేశ్వర స్వామికి సమర్పించగా , ఆదివారం రోజున మరి కొంతమంది గౌడ కులస్తులు మరియు ఎస్సీ కాలనీలోగల ఊర పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించనున్నారు. వారు వాళ్ళ వాళ్ళ దేవుళ్లకు ఘనంగా బోనాలు సమర్పించడానికి తెల్లవారుజాము నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. రెండు రోజులపాటు జరుగనున్న జాతరలో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. రెండో రోజైన ఆదివారం నాడు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ గ్రామ దేవతల గుడి రంగులకు , లైటింగ్ ఇతర సౌకర్యాలకు ఒక లక్ష రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. బోనాల ఉత్సవాల సందర్భంగా పోలీసు బందోబస్తు చర్యలు చేపట్టారు. జాతరలో ఎలాంటి

అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గ్రామ ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలతో నిఘా పెట్టామని గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ తెలిపారు. అనంతరం రాష్ట్ర టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ కుటుంబ సభ్యులతో కలసి గ్రామ దేవుళ్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుండు ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామా దేవతల ఆశీస్సులు భక్తులకు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , ఉప సర్పంచ్ నీల పోశెట్టి గౌడ్ , రాష్ట్ర టీయూడబ్ల్యూజే కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , వార్డు సభ్యులు కోట పోచయ్య , చుక్కల కమలమ్మ , శెట్టి సంతోష , ఎశబోయిన లక్ష్మి , పబ్బాల మాధవి , కో ఆప్షన్ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్ , గౌడ సంఘం అధ్యక్షుడు బబ్బురి పోశెట్టి గౌడ్ , కుల పెద్దలు శెట్టి కిరణ్ యాదవ్ , బబ్బురి యాదగిరి గౌడ్ , చుక్కల శంకరయ్య యాదవ్ , గౌడ సంఘం అధ్యక్షులు బబ్బురి పోశెట్టి గౌడ్ , బబ్బురి యాదగిరి గౌడ్ , బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్ , ముద్దసాని ఉపేందర్ గౌడ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి యాదగిరి యాదవ్ (సుప్రీమ్) , గుండు రవి గౌడ్ , గ్రామ (సీఈవో) నోముల నరసింహ యాదవ్ , మాజీ సర్పంచ్ కోటా సామి , మాజీ ఉపసర్పంచ్ గుండు అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ ఎన్నిక

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్3(వాయిస్ టుడే) ఆదివారం స్థానిక సాధన డిగ్రీ కళాశాలలో పెద్దపెల్లి జిల్లా తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరయ్యారు,ఈ సమావేశంలో అధ్యాపకుల సమస్యలు ఎమ్మెల్యేకు విన్నవించుకోవడం జరిగింది, ప్రైవేట్ ఉపాధ్యాయులకు పన్నెండు నెలల జీతం హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ లాంటివి ఇప్పించాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ని కోరడం జరిగింది. అందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు ,సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కు టి పి ఎల్ ఏ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నిక కాబడిన టిపిఎల్ఎ కార్యవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు తదనంతరం టిపిఎల్ఏ సభ్యులు ఘనంగా ఎమ్మెల్యేను సన్మానించారు, ఈ కార్యక్రమంలో టిపిఎల్ ఏ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి రాజేశ్వర్ జాయింట్ సెక్రెటరీ రామచంద్ర రెడ్డి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వేముల కిరణ్ జనరల్ మద్దెల రామకృష్ణ సభ్యులు దేవేందర్,అంజి,సునీల్ ఆరవై మంది ప్రైవేట్ అధ్యాపకులు పాల్గొన్నారు..

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్3(వాయిస్ టుడే) 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం సుల్తానాబాద్ మండలంలోని చిన్న కల్వల గ్రామంలో పోలింగ్ కేంద్రాల సంఖ్య 194, 195 లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు సెంటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన వారందరూ, అక్టోబర్ 1 2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే పౌరులకు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రాబోయే ఎన్నికలో ఓటరు జాబితా పకడ్బందీగా ఉండేలా చూడాలని, ఓటరు జాబితాలో మరణించిన వ్యక్తుల వివరాలు, గ్రామం వదిలి ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన వారి పేర్లు ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 19 లోపు తెలియజేయాలని, అక్టోబర్ 1 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా ఇంటింటికి తిరిగి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు స్వీప్ ఆక్టివిటీస్ లో భాగంగా ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ చిన్న కల్వలో నిర్వహించిన ముగ్గుల పోటీలను పెద్దపల్లి ఆర్డీవో మధుమోహన్ పరిశీలించగా, వారి వెంట తహసిల్దార్ మధుసూధన్ రెడ్డి ఉన్నారు. ప్రత్యేక ఓటర్ నమోదు సెంటర్ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట సర్పంచ్ రమేష్, బూత్ స్థాయి అధికారులు గడ్డం లక్ష్మణ్, శోభ, పంచాయతీ కార్యదర్శి సతీష్, పాల్గొన్నారు.

నల్ల మనోహర్ రెడ్డికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్3(వాయిస్ టుడే) సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామ ప్రజలు ఇటీవల బీ ఆర్ ఎస్ పార్టీ టికెట్ వ్యవహారం లో అసంతృప్తి గా ఉన్న నల్ల మనోహర్ రెడ్డి ని గ్రామానికి స్వచ్ఛందంగా డప్పు చప్పులతో ఘన స్వాగతం తో ఆహ్వానించి రాబోయే ఎన్నికల్లో నల్ల మనోహర్ రెడ్డి బరిలో ఉండాలని తను ఏ పార్టీ నుండి పోటీ చేసిన మేమంతా నల్ల వెంటే ఉండి భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామంటూ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపూర్ గ్రామ ప్రజల లో ఉన్న చైతన్యానికి తను సర్వదా రుణపడి ఉంటానని తప్పకుండ రాబోయే రోజుల్లో మీ అందరి సహాయ సహకారల తో ఎన్నికల బరిలో ఉంటానని మీకు ఎలాంటి కష్టం వచ్చిన ఆపద వచ్చిన చేదోడు వాదోడుగా ఉంటానని రాబోయే రోజుల్లో ప్రజలు మంచికి ఓటు వేయాలని మీరు నాకు ఇచ్చే స్ఫూర్తి, భరోసా వృధా కాకుండా మంచి వ్యవహార శైలి తో ఎల్లప్పుడు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ముందుకు పోతానని అలాగే మిగితా నాయకులు ఒక ఎన్నికల సమయంలో మాత్రమే వాళ్ల స్వార్థ రాజకీయల కోసం ఓట్ల అడగడానికి మాత్రమే వస్తారని రాబోయే ఎన్నికల్లో మీరంతా కూడా ఒక మంచికి ఓటు వేసి వారందరికీ తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నిత్యం ప్రజల లో ఉంటూ ప్రజా సేవ చేస్తూ ఆపద సమయంలో అన్ని విధాలుగా ఆదుకుంటున్న నల్ల మనోహర్ రెడ్డి కి మా సంపూర్ణ మద్దతు తెలుపుతూ మేమంతా తన వెంటే ఉండి తనని అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుంటామని పేర్కొన్నారు,ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు..